క్లుప్తంగా

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



వర్క్‌షాప్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు

భైంసాటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు కేశొట్టి అశోక్, రాష్ట్ర కార్యవర్గస భ్యుడు నారాయణ్‌రెడ్డి, జిల్లా కోకన్వీనర్ తాలోడ్ శ్రీనివాస్ అన్నారు. గావ్ చలో అభియాన్‌లో భాగంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5 నుంచి 8 వ తేదీ వరకు గ్రామాలకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. రావుల పోశెట్టి, ముల్లవార్ అనిల్, పట్టణ అధ్యక్షులు మల్లేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ పటేల్, వేణు, గౌతం పింగ్లే, గాలి రవి, దిలీప్, దశరథ్, బాలాజీ సూత్రావే, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

సోన్: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జెడ్పీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి సుధీర్‌కుమార్ అన్నారు. మండలంలోని సిద్దులకుంట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, పల్లె ప్రకృతి వనం, నర్సరీలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల హాజరు రిజిష్టర్‌ను తనిఖీ చేశారు. ఎంపీడీవో మోహన్‌రెడ్డి, కార్యదర్శి సరిత, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

వంటపాత్రలు విరాళం



వంట పాత్రలు అందిస్తున్న వీడీసీ అధ్యక్షుడు

తానూరు: మండలంలోని భోసి జెడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణ కోసం వీడీసీ అధ్యక్షుడు ఉత్తం బాలేరావ్ తనవంతుగా శుక్రవారం వంట పాత్రలు విరాళంగా అందించారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆయన్ను సన్మానించారు. మాజీ సర్పంచులు ఆనంద్, మోనాగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగనాథ్, నాయకులు నాగేశ్, విఠల్, హెచ్‌ఎం రాజశేఖర్, ఉపాధ్యాయులు వందన, గంగాధర్ పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్‌లో గతనెల 28న ప్రారంభమైన మస్కాపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్–1 క్రికెట్ టోర్నీ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో విజేతగా సన్‌రైజర్స్ జట్టు, రన్నరప్‌గా మస్కాపూర్ వారియర్స్ నిలిచారని నిర్వాహకులు తెలిపారు. విజేతకు రూ.10 వేలు, రన్నరప్‌కు రూ.5వేల నగదు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా వెంకట్రాములు నిలిచారు. యూఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వాహకుడు ఉప్పు సాయిరాం సహకారంతో ఈ టోర్నీని నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహేందర్, సాగర్, మాజీద్, గజేందర్, రాజిరెడ్డి, నర్సయ్య, సన్ని, రాజేందర్, శరత్, అఫ్జల్, ఆసిఫ్, వెంకటేశ్, సాయి, గంగాధర్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిర్మల్‌రూరల్: జిల్లాకేంద్రంలోని కస్బాగల్లీలో తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీటీ (తెలుగు) పోస్ట్ భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పల్లవి ఓ ప్రకటనలో తెలిపారు. ఎంఏ తెలుగు, తెలుగు మెథడాలజీతో బీఈడీ చేసిన మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఆరు నెలల కోసం పూర్తి ఔట్‌సోర్సింగ్ ప్రాతిపాదికన భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఈనెల 6లోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వివరాలకు 7331170838 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

సన్మానం

కుంటాల: ఇటీవల పంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగిసింది. మండలంలోని విఠాపూర్‌లో మాజీ సర్పంచ్ గల్లాపురం లక్ష్మి రమేశ్ దంపతులను గ్రామస్తులు శుక్రవారం సన్మానిచ్చారు. మహిపాల్‌రెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాస్ పటేల్, సీహెచ్ రవి, కాంతారావు, భోజారెడ్డి, సుభాష్ పటేల్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పంచాయతీల్లో ప్రత్యేక పాలన

- బాధ్యతలు స్వీకరించిన స్పెషల్ ఆఫీసర్లు



భైంసారూరల్: దేగాంలో బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి



జామ్‌లో ఎంపీడీవో సరోజను సన్మానిస్తున్న కార్యదర్శి, మాజీ సర్పంచ్ మురళీకృష్ణ



పెంబి: మందపల్లి స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీవో రత్నాకర్ రావు



కడెం: బాధ్యతలు స్వీకరిస్తున్న జెడ్పీ సీఈవో



సోన్: పాక్‌పట్లలో ఎంపీడీవో మోహన్‌రెడ్డి



ముథోల్: బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రత్యేకాధికారులు



మామడలో ఎంపీడీవో రమేశ్



ఖానాపూర్: సత్తన్‌పల్లిలో ఎంపీడీవో మల్లేశ్

లక్ష్మణచాంద: పంచాయతీల్లో పాలన ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు డీపీవో శ్రీలత నియమించగా, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ శ్రీలత (లక్ష్మణచాంద), ఎంపీవో నసీరుద్దీన్ (బాబాపూర్, కనకాపూర్, తిర్పెల్లి), ఎంపీడీవో శేఖర్ (వడ్యాల్, వడ్యాల్ తండా), డీటీ గంగాధర్ (చామన్‌పెల్లి, చింతల్‌చాంద), ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ క్రాంతికుమార్ (బోరిగాం, ధర్మారం), ఆర్‌అండ్‌బీఏఈ అంజనేశ్వర్(రాచాపూర్, న్యూకంజర్), పశువైద్యుడు అజయ్‌కుమార్(మల్లాపూర్, పార్‌పెల్లి), ఏవో ప్రవీణ్ కుమార్ (పొట్టపెల్లి(కే), మునిపెల్లి), ఇరిగేషన్ ఏఈ మధుకర్ (నర్సాపూర్, పీచర)కు ప్రత్యేకాధికారులుగా నియమించారు.

భైంసారూరల్: దేగాం పంచాయతీలో ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ను సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ సూర్యకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

సారంగపూర్: పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యదర్శులు, తాజా, మాజీ సర్పంచులు వారిని సన్మానించారు.

పెంబి: ఎంపీడీవో సుధాకర్ (పెంబి, నాగాపూర్, వేణునగర్), తహసీల్దార్ లక్ష్మణ్ (తాటిగూడ, పులొంపాండ్రి, లోతర్యతాండ), పశువైద్యాధికారి విజయ్ జాదవ్ (కిష్టునాయక్‌తాండ, పెంబితాండ), పీఆర్ ఈఈ కమలాకర్ (ఇటిక్యాల్, షెట్‌పల్లి, జంగుగూడ), ఎంపీవో రత్నాకర్‌రావు (మందపల్లి, పస్పుల, హరిచంద్‌తాండ, కోరకంటితాండ), ఆర్‌డబ్ల్యూజేఈ విష్ణు (గుమ్మెన ఎంగ్లాపూర్, దోందారి), ఇరిగేషన్ ఏఈఈ ఉదయ్ కుమార్(అంకెన, కర్ణంలోద్ది), ట్రైబల్ వెల్ఫేర్ డీటీడీవో అంబాజీ (వెంకంపోచంపాడ్, పోచంపల్లి), డిప్యూటీ తహసీల్దార్ లచ్చిరాం (కోసగుట్ట, యాపలగూడ, రాంనగర్‌కు) స్పెషల్ ఆఫీసర్లుగా బాధ్యతలు స్వీకరించారు. సర్పంచులు వారిని సన్మానించారు.

నర్సాపూర్(జి): తహసీల్దార్ శ్రీనివాస్ (బామిని (బి), నందన్), ఏవో జాదవ్ సాయికిరణ్ (బూరుగుపల్లి(జి), గొల్లమాడ), ఎంపీడీవో వనజ (కుస్లీ, రాంపూర్), ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ (నర్సాపూర్(జి), టెంబుర్ని, అర్లి(కె)), డీటీ వాహిదొద్దీన్ (తిమ్మాపూర్(జి), అంజనీతండా), వెటర్నరీ డాక్టర్ గోవర్ధన్ (తురాటి, చాక్‌పల్లి) బాధ్యతలు చేపట్టారు.

కడెం: నచ్చన్‌ఎల్లాపూర్ స్పెషల్ ఆఫీసర్‌గా జెడ్పీ సీఈవో సుధీర్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ను మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి రమాదేవి, కారోబార్ మహేందర్, సిబ్బంది ఉన్నారు.

ముథోల్: పంచాయతీ రాజ్ డీఈ చందులాల్ (ముథోల్), ఏవో అజ్మీర భాస్కర్ (ఆష్ట, బ్రహ్మణ్‌గావ్), ఎంఈవో మైసాజీ (విఠోలి, విఠోలి తండా, రువ్వి), ఎంపీవో అమీర్‌ఖాన్(చించాల, ఎడ్‌బిడ్, తరోడ), నాయబ్ తహసీల్దార్ రామారావు(వెంకటపూర్, చింతకుంట, ఎడ్‌బిడ్ తండా), తహసీల్దార్ అతికొద్దిన్ (వడ్తాల్, కారేగాం, బోరిగాం), మచ్కల్, ముద్గల్, రామ్‌టెక్ పంచాయతీలకు ఎంపీడీవో సురేష్‌బాబును నియమించారు.

ఖానాపూర్: మండలంలోని 24 పంచాయతీలకు ప్రత్యేక అధికారులు నియామకమయ్యారు. సేవ్యానాయక్ తండా, సత్తన్‌పల్లి ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో మల్లేశ్, అడవిసారంగాపూర్‌కు సీడీపీవో సరవిత, బాదన్‌కుర్తికి డీటీ మంజుల, బావాపూర్(కే), పాత ఎల్లాపూర్‌కు మిషన్‌భగీరథ ఏఈ కృష్ణ, బావాపూర్(ఆర్), దాసునాయక్‌తండాకు ఏఈ మనోజ్, బీర్నంది, ఎక్బాల్‌పూర్‌కు పీఆర్ ఏఈ అన్వర్, చందునాయక్‌తండాకు హార్టికల్చర్ మండల అధికారి మౌనిక, రాజురాకు పీఆర్ సూపరింటెండెంట్ నర్సింహస్వామి, దిలావర్‌పూర్‌కు డీటీ పంచపూల, ఎర్వచింతల్, కోలాంగూడకు ఏవో రవి, గోడలపంపు, గోసంపల్లెకు తహసీల్దార్ పరిమల్ బౌమిక్, సింగాపూర్, కొత్తపేట్‌కు ఎంపీవో చంద్రశేఖర్, మస్కాపూర్ వెటర్నరి అధికారి దీప్తి, మేడంపల్లి, సుర్జాపూర్ ఇరిగేషన్ ఏఈ నవీన్, తర్లపాడ్, పాత తర్లపాడ్ అర్‌అండ్‌బీ డీఈ మల్లారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

కుంటాల: కుంటాల, వెంకూర్ పంచాయతీలకు ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్, డీటీ నరేశ్‌గౌడ్ (అంబకంటి తండా), ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్ (అంబుగామ, మెదన్‌పూర్), పశు వైద్యాధికారి ప్రకాశ్(దౌనెల్లి), సూపరింటెండెంట్ అన్నపూర్ణ(అంబకంటి), ఏవో సోమలింగారెడ్డి (కల్లూర్, అందాకూర్), ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి (ఓలా సూర్యాపూర్), ఎంపీవో రహీం(లింబా (కే), లింబా(బి)), ఎంఈవో ముత్యంకు విఠాపూర్, పెంచికల్‌పాడ్ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు.

సోన్: లెఫ్ట్‌పోచంపాడ్, పాక్‌పట్ల గ్రామాలకు ఎంపీడీవో మోహన్‌రెడ్డి, ఎంపీవో ఖలీల్ హైమద్(సోన్, కడ్తాల్), నాయబ్ తహసీల్దార్ ఎం.జ్యోతి (గంజాల్, సాకేర), తహసీల్దార్ శివరాజ్(జాఫ్రపూర్, సిద్ధులకుంట), ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గణేశ్(కూచన్‌పెల్లి, సంగంపేట), ఎంఎవో వినోద్‌కుమార్(లోకల్ వెల్మల్, మాదాపూర్), న్యూవెల్మల్, బొప్పారానికి అసిస్టెంట్ రిజిస్టర్ రాజమల్లు బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవో మోహన్‌రెడ్డి ఉన్నారు.

మామడ: సివిల్ సప్లైస్ అధికారి శ్రీకళ(కిషన్‌రావ్‌పేట్, పరిమండల్), సీపీవో మల్లికార్జున్(జగదాంబతండా, జయరాంతండా), పశువైద్యాధికారి ఓంప్రకాశ్(ఆరేపల్లి,తోటిగూడ), తహసీల్దార్ సర్వరాజ్ (గాయిద్‌పల్లి, మొండిగుట్ట, తాండ్ర), పీఆర్ఏఈ సంజయ్(బూరుగుపల్లి,రాశిమెట్ల, వాస్తాపూర్), ఏవో నాగరాజు(కొరిటికల్, లింగాపూర్, న్యూలింగంపల్లి), డిప్యూటీ తహసీల్దార్ సంతోష్(దిమ్మదుర్తి, కప్పన్‌పల్లి,రాయదారి), ఎంపీడీవో రమేశ్(మామడ, న్యూసాంగ్వి, పొన్కల్), ఎంపీవో గోవర్ధన్(అనంతపేట్, బండలఖానాపూర్, పోతారం), ఆదర్శనగర్, కమల్‌కోట్, నల్దుర్తి జీపీలకు డీఎల్‌పీవో రమేశ్ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థులతో ఎంఈవో, ఉపాధ్యాయులు

సారంగపూర్: మండలంలోని చించోలి(బీ) పాఠశాల చెందిన చెందిన శరణ్య, శ్రీసంధ్య, అనన్య, ఆశ్విత, తబస్సుం అండర్–16 బాలికల విభాగంలో సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు ఎంఈవో మధుసూదన్ తెలిపారు. ఈనెల 3నుంచి 5వ తేదీ వరకు తూప్రాన్‌లో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 11, 12తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి అండర్–16 బాలుర విభాగంలో పాఠశాల నుంచి విఘ్నేశ్, ఈనెల 4నుంచి 6వ తేదీ వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించే రగ్బీ పోటీలకు హిమబిందు, గౌతం ఎంపికై నట్లు తెలిపారు. వీరిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

నిరంతరం శ్రమిస్తేనే విజయం

లక్ష్మణచాంద: నిరంతరం శ్రమిస్తేనే విజయం సొంతమవుతుందని డీఈవో రవీందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై మార్గనిర్దేశం చేశారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం భూషణ్, సీఆర్పీ సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

భైంసాటౌన్: పట్టణంలోని జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆరె రాజును కళాశాల అధ్యాపకులు శుక్రవారం సన్మానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డు పొందిన నేపథ్యంలో కళాశాలలో ఆయన్ను శాలువాతో సత్కరించారు. అధ్యాపకులు మురళి, రాజేశ్వర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

డ్రెయినేజీ పరిశీలన

నిర్మల్‌టౌన్: పట్టణంలోని ఎన్టీఆర్‌మార్గ్ రోడ్ నెంబర్ 7లో డ్రెయినేజీని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కమిషనర్ రాజు శుక్రవారం పరిశీలించారు. డ్రెయినేజీ నీరు రోడ్డుపై చేరకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఏఈ హరిభూవన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవిదాస్, సిబ్బంది ఉన్నారు.

క్యాలెండర్ల పంపిణీ

ముథోల్: మండల కేంద్రంలోని ఎంజేపీ బీసీ గురుకులం, మైనార్టీ, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, ఆశ్రమ పాఠశాలలో పీఆర్టీయూ–2024 క్యాలెండర్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.వీ రమణారావు మాట్లాడుతూ బీసీ గురుకులాల పనివేళలు మిగతా గురుకులాల మాదిరిగా ఉదయం 9.30 నుంచి 4.30కు మార్చాలన్నారు. పీఆర్టీయూ ప్రతినిధులు ఉన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

ఖానాపూర్: విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లతోపాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దిగంబర్ కోరారు. పట్టణంలోని బీసీ హాస్టల్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం ఖానాపూర్ హాస్టల్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మనోహర్, ప్రధాన కార్యదర్శిగా నితిన్‌తోపాటు 13 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఎంఈవోకు సమ్మె నోటీస్

ఖానాపూర్: ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెను పురస్కరించుకుని మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈవో మధుసూదన్‌కు శుక్రవారం సమ్మె నోటీస్ అందజేశారు. కార్మికులకు కనీస వేతనంతోపాటు ఇతర డిమాండ్ల సాధనలో భాగంగా సమ్మెలో పాల్గొంటామని వివరించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, నాయకులు రాధ, లక్ష్మి, ఆసియాబాను, బుచ్చవ్వ తదితరులు ఉన్నారు.

ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలో ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించాలని బీజేపీ నాయకులు కోరారు. కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సాదం అరవింద్ మాట్లాడుతూ నిర్మల్ బస్టాండ్ నుంచి మంచిర్యాల చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా దాదాపు రూ.7.5 కోట్లతో నిర్మించిన ఫుట్‌పాత్‌లను కొందరు యథేచ్ఛగా ఆక్రమించుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నారని అన్నారు. దీంతో పాదాచారులు ఫుట్‌పాత్ కాకుండా రోడ్లపై నడవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన రేలింగ్‌లను ఆక్రమణదారులు తొలగించారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శులు అల్లం భాస్కర్, శ్రీరామోజీ నరేశ్, ఉపాధ్యక్షుడు వడ్నాల రాజు, పట్టణ యూత్ అధ్యక్షులు పాలాస భరత్ కుమార్, సజన్ పాల్గొన్నారు.

అదనంగా బస్సులు నడపాలి



డీఎంకు వినతిపత్రం ఇస్తున్న ఏబీవీపీ నాయకులు

భైంసాటౌన్: పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు బస్సులు అందుబాటులో ఉంచాలని ఏబీవీపీ భైంసా నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం డీఎం అమృతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో బస్సుల్లో రద్దీ కారణంగా విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఆలస్యమవుతోందన్నారు. విద్యార్థినులు తమ గ్రామాలకు చేరుకోవాలంటే రాత్రి సమయం మించిపోతోందన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఉదయం సాయంత్రం వేళల్లో అదనపు బస్సులు నడపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శశి, విభాగ్ కన్వీనర్ చంద్రగిరి శివకుమార్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాసంపై స్టే ఎత్తివేతపై హర్షం



సత్యంను సన్మానిస్తున్న నాయకులు

ఖానాపూర్: ఖానాపూర్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్‌చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానంపై హైకోర్టు ఇటీవల స్టే విధించిన సంగతి తెలిసిందే. గతనెల 5న అవిశ్వాసానికి తాత్కాలికంగా బ్రేక్‌పడింది. తిరిగి ఈనెల 5న అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశం ఉంటుందని కౌన్సిలర్లకు అధికారులకు ఇప్పటికే నోటీసులు అందజేశారు. కాగా, కోర్టులో స్టే ఎత్తివేస్తూ హైకోర్టు ఆదేశాలు వచ్చాయని స్థానిక కౌన్సిలర్లు పేర్కొన్నారు. ఈ విషయమై హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చిన్నం సత్యంను కౌన్సిలర్లు, నాయకులు పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. స్టే ఎత్తివేసిన విషయం తెలియడంతో రాజకీయ వర్గాల్లో అవిశ్వాస ప్రక్రియపై చర్చోపచర్చలు ప్రారంభమయ్యాయి. కౌన్సిలర్లు, నాయకులు కిషోర్‌నాయక్, షబ్బీర్‌పాషా, పరిమి సురేశ్, అమానుల్లాఖాన్, తదితరులు ఉన్నారు.

ఇంద్రవెల్లికి తరలిన కాంగ్రెస్ నాయకులు



సోన్: తరలివెళ్తున్న నాయకులు



కుభీర్: తరలివెళ్తున్న నాయకులు

సోన్/కుభీర్/ఖానాపూర్/లక్ష్మణచాంద/కడెం: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పునర్నిర్మాణ సభకు కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి హాజరైన సభకు నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో వెళ్లారు. సోన్ మండలం న్యూవెల్మల్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ గడ్డం స్వామి, నాయకులు గంగాధర్, పెద్ద లస్మన్న, గౌస్, చిన్నయ్య, సాయన్న, శ్రీనివాస్, నారాయణ, శంకర్, సాయన్న ఉన్నారు. కుభీర్ మండలం నుంచి నాయకులు బంక బాబు, జావెద్‌ఖాన్, భషీర్, జయరాం, అబ్దుల్ వాహెద్, పోగుల లింగన్న వెళ్లారు. ఖానాపూర్ మండలం నుంచి నాయకులు దయానంద్, మాజీద్, రమేశ్, గోవింద్, సాగర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. లక్ష్మణచాంద నుంచి మండల అధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్, నాయకులు ఈటెల శ్రీనివాస్, అట్ల రవీందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భూమన్న, రమేశ్, వినయ్, రవి, నాగేష్ వెళ్లారు. కడెం మండలంతోపాటు లింగాపూర్, కొండుకూర్ గ్రామాల నుంచి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేశ్, నాయకులు వాజీద్‌ఖాన్, సలీం, రమేశ్, భూషణం, తదితరులు వాహనాల్లో వెళ్లారు.

కాంగ్రెస్‌కు పూర్వవైభవం

కుంటాల: జిల్లాలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకువస్తామని జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్ పేర్కొన్నారు. మండలంలోని అర్లి(కె)లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంద్రవెల్లిలో సభకు కార్యకర్తలు ఆయన సమక్షంలో పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. మాజీ ఎంపీపీ భోజరాం పటేల్, నాయకులు యూనుస్,జుట్టు దయాకర్, కమలాకర్, బాలయ్య తదితరులు ఉన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి



హెల్మెట్ ధరించిన వాహనదారులను సన్మానిస్తున్న సీఐ రాజారెడ్డి, ఎస్సైలు

భైంసాటౌన్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పట్టణ సీఐ రాజారెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని నిర్మల్ చౌరస్తా వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించిన వాహనదారులకు గులాబీపూలు అందజేసి, శాలువాతో సన్మానించారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు సందీప్, ఎండీ గౌసుద్దీన్, ఏఎస్సై లింగురాం, సిబ్బంది ఉన్నారు.

సోన్: మండలంలోని గంజాల్ టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం బీవోటీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ప్రాజెక్టు మేనేజర్ ప్రణయ్ చందర్ తన సిబ్బంది, టోల్‌ప్లాజా ఉద్యోగులు, కార్మికులు, రోడ్డు వినియోగదారులకు కంటి పరీక్షలు చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ చంద్రశేఖర్, టోల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణిత సూత్రాల పుస్తకాల పంపిణీ

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 65 మంది టెన్త్ విద్యార్థులకు గణిత సూత్రాల పుస్తకాలను దాత యాటకారి శ్రీకాంత్ శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లాకేంద్రంలోని కేరీర్ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు ఈయన తయారు చేసిన పదో తరగతి గణిత సూత్రాల పుస్తకాన్ని విద్యార్థులకు అందజేశారు. హెచ్‌ఎం రాజునాయక్ ఆయన్ను అభినందించారు. ఉపాధ్యాయులు హరి ప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం



ప్రణయ్

నర్సాపూర్(జి): మండల కేంద్రానికి చెందిన పరికిపండ్ల ప్రణయ్ నెహ్రూ యువ కేంద్ర జిల్లా అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు మినిస్టరీ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

'హామీలు నెరవేర్చకుండా మోసం'



మాట్లాడుతున్న రావులరాంనాథ్

కడెం: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసగిస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకులు, పెద్దపెల్లి ఇన్‌చార్జి రావుల రాంనాథ్ ఆరోపించారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈనెలలో 6 నుంచి 8వ తేదీ వరకు ప్రతీ కార్యకర్త, నాయకుడు వరకు ప్రతి గ్రామంలో పర్యటించి కేంద్ర పథకాలు వివరించాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామరామేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రాజేందర్, మండల అధ్యక్షుడు కిష్టయ్య పాల్గొన్నారు.